
సాక్షి గుంటూరు

ఆదివారం । 25 । ఆగస్టు । 2024



అమ్మవారికి సారె సమర్పణ

సత్తెనపల్లి: పట్టణంలోని త్రిశక్తి దుర్గాపీఠం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారికి సారె సమర్పించారు. మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 589.80 అడుగుల వద్ద ఉంది. కుడికాలువకు 9,076 క్యూసెక్కులు వదిలారు.



కృష్ణాష్టమి వేడుకలు

వెల్దుర్తి: మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని సందడి చేశారు.

నేటి నుంచి నేత్ర దాన పక్షోత్సవాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి తదితరులు

గుంటూరు మెడికల్: జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలను ఈ నెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి చెప్పారు. శనివారం డీఎంహెచ్ఓ చాంబర్‌లో పక్షోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. నేత్రదానం చేసి అంధులకు చూపు ఇవ్వాలని కోరారు. తద్వారా తిరిగి జీవించవచ్చన్నారు. అపోహలు తొలగించేలా ప్రతిజ్ఞ చేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్, డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ షరీనాబేగం, బీడీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళ పోలీసు భద్రత కల్పించాలి



వైద్యులు, సిబ్బంది అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రాత్రి వేళలో ఎక్కువ కష్టంగా ఉంటోంది. పోలీసు ఔట్ పోస్టులు ఉన్నప్పటికీ వారు యాక్సిడెంట్, ఆత్మహత్యలు, హత్యలు వంటి వాటిని నమోదు చేసుకుంటూ ఉంటారు. ఆసుపత్రిలో కొందరు తిరిగి కూడా చూడరు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ఔట్ పోస్టులో ఉండే పోలీసులు తప్పనిసరిగా రాత్రి వేళలో అన్ని వార్డులలో తిరుగుతూ సిబ్బందికి భరోసా కల్పిస్తే బాగుంటుంది.

- డాక్టర్ సౌభాగ్యవాణి, సూపరింటెండెంట్, జిల్లా వైద్యశాల, తెనాలి

అలారమ్ వాచ్‌లు ఇస్తే మేలు



ప్రభుత్వ, ప్రయివేట్ వైద్యశాలలో పనిచేసే వైద్యులు, సిబ్బందికి రాత్రి వేళలో రక్షణ కొంత తక్కువనే చెప్పవచ్చు. క్యాజువాలిటీలో పనిచేసే సమయంలో ఎక్కువ మంది విధుల్లో ఉండటం వల్ల ఇబ్బందులు ఉండవు. వార్డుల్లో పని చేసే మహిళా వైద్యులు, సిబ్బందికి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. రోగులు వారి గదులకు వస్తుంటారు. దీని వల్ల ఎవరు రోగి, ఎవరు బయటివారు అనేది తెలియని పరిస్థితి ఉంటుంది. దీంతో అలారమ్ వాచీలను విధి నిర్వహణలో ఉన్న మహిళలకు పంపిణీ చేస్తే మంచిది. అనుకోని విపత్కర పరిస్థితి ఎదురైతే అలారమ్ మోగే అవకాశం ఉంటుంది. దుండగుల్లో ఆ భయం కూడా ఉండటంతో సమస్యలు తగ్గుతాయి.

- డాక్టర్ మజీదాబేగం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జిల్లా వైద్యశాల, తెనాలి

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పెదకాకాని: మంగళగిరి రూరల్ పరిధిలోని వివా ది స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. బాలకృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు సందడి చేశారు. మాధవుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'తెలివైన జాలరి' అందరిని ఆకట్టుకుంది. సంప్రదాయ వేషధారణలో కేరింతలు కొడుతూ ఉట్టికొట్టారు. ఉపాధ్యాయినుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివా వీవీఐటీ సంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వివా డైరెక్టర్ ఎల్డి కమాండర్ కేఎస్ రావు, వివా ప్రిన్సిపల్ సీహెచ్ సరళ, ఐబీ ప్రోగ్రాం హెడ్ కె.మాధవి పాల్గొన్నారు.



వివా ది స్కూల్‌లో ఉత్సాహంగా ఉట్టి కొడుతున్న చిన్నారులు

అందరూ మొక్కలు నాటి సంరక్షించాలి

మేడికొండూరు: వాతావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సూచించారు. శనివారం పేరేచర్లలోని వీఆర్‌ఓ థామస్ లౌలీహుడ్ లెర్నింగ్ సెంటర్‌లో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కలెక్టర్ నాగలక్ష్మి పాల్గొని, మొక్కలు నాటారు. విలేజ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా 10 వేల మొక్కలు నాటేందుకు నిర్ణయించడం ప్రశంసనీయం అన్నారు. 15 గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులు, ప్రజలు దీనికోసం తీసుకెళ్లే మొక్కలను చక్కగా నాటి సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ మహబూబ్ బాషా, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి, డీఎస్‌ఓ వీరాచారి, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ మధుసూదనరావు, మేడికొండూరు తహసీల్దారు పద్మనాభుడు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



మొక్క నాటిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మితో విద్యార్థులు, ఆర్గనైజేషన్ ప్రతినిధులు

కాలానుగుణంగా మారితేనే భవిష్యత్తు

- విద్యార్థులతో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ నరసింహా
- విజ్ఞాన్ యూనివర్సిటీలో స్నాతకోత్సవ సందడి



గౌరవ డాక్టరేట్ స్వీకరిస్తున్న ముల్లపూడి లోకేశ్వర రావు

చేబ్రోలు: మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంజినీరింగ్ విద్యార్థులు కూడా తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం నరసింహా అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 12వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ నరసింహా మాట్లాడారు. స్వీయ సంస్కరణతోనే విజయాలు సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చన్నారు. విద్యార్థులకు పలు అంశాల్లో దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ దొంతినేని శేషగిరి రావు, హైదరాబాద్‌లోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వర రావు, ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి కోటేశ్వరరావు (కోటి)లకు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేశారు. ముల్లపూడి లోకేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు మేధోపరం, విద్యాపరమైన విజయాలను పంచుకోవడానికి ఇది మంచి వేదిక అన్నారు. నేర్చుకున్న విద్యను సమాజ అభివృద్ధిని వినియోగించాలని సూచించారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ.. భవిష్యత్తులో మారబోయే సాంకేతిక పరిజ్ఞానం, దానికి అనుగుణంగా ఎలా విద్యార్థులు ముందుకు సాగాలో వివరించారు. విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. జస్టిస్ నరసింహా, రెజ్లర్ వినేష్ పోగట్ వంటి వారి జీవిత ప్రయాణాలను ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. సరికొత్త ప్రపంచంలోకి అడుగు పెడుతున్న విద్యార్థులు సమాజ అభివృద్ధికి నిత్యం ఆలోచించాలన్నారు. కలల సాకారానికి అవిశ్రాంతంగా కృషి చేయాలని సూచించారు. సంకల్పంతో యువత సరైన దిశలో పయనిస్తే బలమైన భారత్ ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. డిగ్రీలు చేతబట్టుకున్న వేళ కేరింతలతో ప్రాంగణమంతా హోరెత్తింది. తమ అనుభవాలను విద్యార్థులు పంచుకున్నారు. విశ్వవిద్యాలయంతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గుర్తుగా ఫొటోలు దిగారు. అచ్చతెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్ , రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గోల్డ్ మెడల్ స్వీకరిస్తున్న విద్యార్థిని

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదాం

- డీపీవో కె. శ్రీదేవి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి ఓఎస్డీ రూప్‌కుమార్, డీపీవో శ్రీదేవి

ప్రత్తిపాడు: పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి కె. శ్రీదేవి అన్నారు. ఈ నెల 30వ తేదీన మండల పరిధిలోని నిమ్మగడ్డవారిపాలెంలో జరగనున్న స్పెషల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శనివారం గ్రామంలో పెమ్మసాని ఓఎస్డీ రూప్‌కుమార్, డీపీవో శ్రీదేవి కలిసి పర్యటించారు. మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది గుంతలు తీయాలని సూచించారు. ప్రతి ఇంటికీ మొక్కలు పంపిణీతోపాటు నాటే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రామకోటయ్య, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ షేక్ ఖాజా, సెక్రటరీ శ్రీదేవి పాల్గొన్నారు.

వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. 7,600 గరిష్ఠం : రూ. 9,000

మోడల్ ధర రూ. 8,500



సుప్రీంకోర్టు సూచనలు అమలు చేస్తే చాలు

ప్రస్తుతం నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళా వైద్య సిబ్బందికి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. అయినా కొన్ని చోట్ల దాడులు జరుగుతున్నాయి. అలాంటివి జరగకుండా తగిన భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు సూచించడం హర్షణీయం. కోల్‌కతా ఘటన అమానుషం. ప్రతి ఒక్కరు అలాంటి వాటిని ఖండించాలి. సుప్రీంకోర్టు గైడెన్స్‌ను ఉన్నతాధికారులు మాకు పంపారు. వాటిని అమలు చేస్తే చాలు.

– డాక్టర్ మానస, దోలాస్‌నగర్, అంబేడ్కర్ కాలనీ, మంగళగిరి



మహిళా సెక్యూరిటీ గార్డుల సంఖ్య పెంచాలి

పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కళాశాలలో రేడియాలజిస్ట్ పీజీ కోర్సు చేస్తూ డిస్ట్రిక్ రూరల్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా వైద్యశాలలో మూడు నెలల నుంచి విధులు నిర్వహిస్తున్నాం. రాత్రి వేళ అత్యవసర కేసులకు ఒంటరిగా స్కానింగ్ రూమ్‌కు రావాల్సి వస్తోంది. మహిళా సెక్యూరిటీ గార్డులను ఎక్కువగా నియమించాలి. వారిని తోడుగా తెచ్చుకునే అవకాశం ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వాలు, ప్రయివేట్ వైద్యశాలల యాజమాన్యాలు ఆలోచించాలి.

– డాక్టర్ పూజ, పీజీ స్టూడెంట్, తెనాలి



IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI
O.S No.62 OF 2023

BETWEEN:
Mr.B.Satyanarayana Reddy ... Plaintiff
AND
Manda Rajesh & Another ...Defendants

To,
Nerella Naveen Nishal, S/o. N.Murli Mohan Krishna, Age 26 years, Occ:Business, R/o.1-454, Mangalagiri,Guntur District, A. P.

Sir,

Take notice that my client Sri.B.Satyanarayana Reddy filed the above suit O.S No.62 of 2023 seeking recovery of money among other reliefs. The summons in the above said suit could not be served against you and thus permitted the Plaintiff to serve notice by way of publication as substituted service and the matter is posted on 03.09.2024 for your appearance either in person or through your counsel at 10.30 A.M. If you fail to attend the court on the given date, the matter will be heard on merits and decided based on the material available on record.

(BY ORDER OF THE COURT)
ERANKI PHANI KUMAR, ADVOCATE
#101, Ground Floor, Xeno Summit Apartments Jaihind Enclave Road, Madhapur, Hyderabad-500081. MOBILE No.9848046935

ప్రతి ఒక్కరి విజయం వెనుక దేవుడి కృప

రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్. ఢిల్లీరావు



జెండా ఊపి కూరగాయల వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎస్.ఢిల్లీరావు

తాడేపల్లి రూరల్: జీవితంలో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుడి కృప ఉంటుందని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి గుంటూరు జిల్లా తాడేపల్లి రివర్ బ్రీజ్ అపార్ట్‌మెంట్ వాసులు నన్నపనేని శివన్నారాయణ, అరుణ, దద్దనాల సూర్యనారాయణరావు, అనిత దంపతుల ఇంట్లో జరిగిన విజయేంద్ర–రమ్యతేజల వివాహం సందర్భంగా 10 టన్నుల కూరగాయలను విరాళంగా అందించారు. శనివారం ఎస్. ఢిల్లీరావు ఈ కూరగాయల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తితిదే సేవల్లో భాగస్వాములయ్యే అవకాశం అందరికీ ఉందన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిన మండవ కుటుంబరావు ఆశయాలను కొనసాగిస్తున్న నాగేంద్రను అభినందించారు. మానవ సేవ చేస్తే మాధవ సేవ చేసినట్లేనని, జీవితంలో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. ధార్మిక సేవలో పాల్గొనడం, కార్యక్రమాలు నిర్వహించడంలో ఉండే ఆనందం అంతులేనిదని చెప్పారు. మన మనసుల్లో సానుకూలమైన దృక్పథాన్ని పెంపొందిస్తుందని శాస్త్రవేత్తలు వివిధ పరిశోధనల ద్వారా గుర్తించారని అన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలు నారాయణరావు దంపతులు అభినందనీయులని అన్నారు. కార్యక్రమంలో రివర్ బ్రీజ్ అపార్ట్‌మెంట్ సభ్యులు, పలువురు ధార్మిక, ఆధ్యాత్మిక వాదులు పాల్గొన్నారు.

తమ్ముళ్ల దారి.. వసూళ్ల రహదారి!

- గ్రామం దాటాలంటే టీడీపీ ట్యాక్స్ కట్టాల్సిందే
- ట్రాక్టరుకు రూ.100, టిప్పరుకు రూ. 500 వసూలు



బస్‌షెల్టర్‌లో స్లిప్పులు రాస్తున్న టీడీపీ నాయకులు



నేతలు రోడ్డుపై నిలిపేసిన ఓ టిప్పర్

సాక్షి ప్రతినిధి, గుంటూరు: తెలుగుదేశం నేతలు రోజుకో రకం దందాతో రెచ్చిపోతున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు. చివరకు రోడ్లపై వాహనాలు తిరగాలన్నా తమకు కప్పం కట్టాల్సిందేనని బరితెగించారు. అక్రమంగా ట్రాక్టర్లు, టిప్పర్ల వారి నుంచి నగదు లాక్కున్నారు. ఇదెక్కడో మారుమూల గ్రామంలో కాదండోయ్.. రాష్ట్ర రాజధానికి, జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పెదగొట్టిపాడులో వసూళ్ల దందా కొనసాగుతోంది.

రహదారి పేరు చెప్పి...

ప్రత్తిపాడు నుంచి పెదగొట్టిపాడుకు వెళ్లే రహదారి గుంతలమయం అయింది. ఈ మార్గంలోని పదహారో నంబరు జాతీయ రహదారిపై ఉన్న క్రషర్లు, క్వారీల నుంచి డస్ట్, చిప్స్, గ్రావెల్ లోడుతో ట్రాక్టర్లు, టిప్పర్లు రాకపోకలు సాగిస్తుంటాయి. గ్రామ రోడ్డుకు ఉచితంగా మట్టి తోలాలి, లేదంటే కప్పం కట్టాలని నిర్ణయించారు. వసూళ్లకు తెరలేపారు. శనివారం ఉదయాన్నే టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ భర్త ఆలపాటి పాండురంగారావు మరికొంత మంది నేతలతో కలిసి రంగంలోకి దిగారు. గొట్టిపాడు మీదుగా వచ్చే వాహనాలను ఆపడం మొదలుపెట్టారు. స్థానిక బస్ షెల్టరు వద్ద మకాం వేశారు. కొందరు ఎందుకు డబ్బులు కట్టాలని ప్రశ్నించారు. ట్రాక్టర్‌కు రూ.100, టిప్పర్‌కు రూ. 500 చొప్పున ఇవ్వకుంటే వాహనాలు కదలబోవంటూ తమ్ముళ్లు హెచ్చరించారు. కొన్నింటిని ముందుకు వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. చేసేదేమీ లేక డ్రైవర్లు అడిగింత ఇచ్చి బయటపడ్డారు. వీరికి పెదగొట్టిపాడు గ్రామ సేవా సమితి పేరుతో స్టాంపు వేసి మరీ స్లిప్పులు కూడా పంపిణీ చేశారు. రసీదు నంబరు, తేదీ, లారీ నంబరు, చెల్లించిన రుసుము, సమయం సహా చేతితో రాసిచ్చారు. డబ్బులు నేరుగా టీడీపీ నాయకుడి ఫోన్ పేకు బదిలీ చేయించుకోవడం గమనార్హం.

ఎమ్మెల్యేకు చెప్పాకే చేశాం..

విషయం తెలియడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. టీడీపీ నాయకులను ఇదేంటని ప్రశ్నించారు. వసూలు చేసే హక్కు లేదని, ఇది నేరమని చెప్పారు. నాయకులు మాత్రం ఊరి మంచి కోసమే ఇలా తీసుకున్నామని పేర్కొన్నారు. విషయాన్ని ఎమ్మెల్యేకు చెప్పి, ఆయన సరే అన్న తరువాతే వసూళ్లు చేసినట్లు పోలీసులకు చెప్పినట్లుగా సమాచారం. నియోజకవర్గ చరిత్రలోనే ఇలా వసూళ్లు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. టోల్‌ప్లాజా తరహాలో డబ్బులు కట్టించుకోవడం ఏటంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్

1వ అంతస్తు, డి.నం.3-4-1013/A, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ రవిశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in, మొబైల్ నం: 9704999825, ల్యాండ్‌లైన్ నం. (ఆఫీస్): 040-23147107

అనుబంధం – IV A (రూల్ 8 (6) మరియు 9(1)కి నిబంధనలు చూడండి)

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్‌చేసిన/ తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనంలోకి తీసుకోబడినవని, అవి మెసర్స్ సుప్రజ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ GSR టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్) యొక్క గ్యారంటార్లు: 1) శ్రీ అన్నె నరేంద్ర కుమార్, 2) శ్రీమతి అన్నె హేమ సుధారాణి, 3) శ్రీ జి. శ్రీనివాస రావు, 4) శ్రీమతి గుంటుపల్లి పద్మజ, 5) శ్రీమతి గుంటుపల్లి పద్మావతి, 6) శ్రీ ఎస్. వేణుగోపాల్ రావు మరియు 7) శ్రీ గుంటుపల్లి నాగ రాఘవేంద్రరావు వారి నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి 16.10.2019 నాటికి మొత్తం రూ.22,36,92,734.64/-(ఇరవై రెండు కోట్ల ముప్పై ఆరు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) + 17.10.2019 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన 18.09.2024న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది మరియు సమయాలు మరియు బిడ్ ఇంక్రిమెంట్ మొత్తాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి ఐడి:

A) డాక్యుమెంట్ నం.2946/2011 తేది:06-04-2011 ప్రకారం నమోదైన శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌కు చెందిన, గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తంపట్నం గ్రామం వద్ద గల డి.నం.లు 384/1C & 384/1D కలిగిన ఎ.1.00 సెంట్లు లేదా 0.405 హెక్టార్ల విస్తీర్ణం గల మార్పు చేయబడిన భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** విడదల శివ భూమి, **దక్షిణం:** బైర నాగేశ్వరరావు భూమి, **తూర్పు:** బైర జయపతి భూమి, **పశ్చిమం:** అచ్చుకోల చెన్నకేశవులు భూమి.

B) డాక్యుమెంట్ నం.4490/2006 తేది:03-10-2006 ప్రకారం నమోదైన శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌కు చెందిన, గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తంపట్నం గ్రామం వద్ద గల డి.నం.లు .383/2A, 383/2C1, 383/2C2 మరియు 383/2C3 కలిగిన ఎ.2.85 సెంట్ల విస్తీర్ణం గల మార్పు చేయబడిన భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** దేవిరెడ్డి రామచంద్రుడు మరియు తోట కోటేశ్వరరావు భూమి, **దక్షిణం:** అచ్చుకోల చెన్నకేశవులు మరియు ఇతరుల భూమి, **తూర్పు:** విడదల సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పశ్చిమం:** పొలిమేర డొంక.

(RDO నరసరావుపేట వద్ద నమోదైన ప్రొసీడింగ్స్ నం.D.Dis.7966/2013-A తేది: 14-11-2013 ప్రకారం మొత్తం ఎ.3.85 సెంట్ల భూమిలో ఎ.3.76 సెంట్ల వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మార్పుచేయబడింది).

రిజర్వు ధర: రూ.1,58,00,000/-; బయానా: రూ.15,80,000/-; బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,00,000/-
వేలం తేది: 18.09.2024, వేలం సమయం: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం:
03.09.2024 నుండి 04.09.2024 వరకు ఉ.11.00 గం. మరియు సా.4.00 గం. మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో.

బయానా చెల్లింపు: బిడ్డర్లు తమ మొబైల్ నంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగిస్తూ https://ebkray.in/ లో తమంతటతాము నమోదు చేసుకోవాలి e-KYCలో భాగంగా డాక్యుమెంట్లు సిస్టమ్ ద్వారా తనిఖీ చేయబడతాయి కాబోరు బిడ్డరు/ కొనుగోలుదార్లు వేలం సమయంలో/ తగినంత ముందుగా అతని గ్లోబల్ EMD వ్యాలెట్‌లో ఆన్‌లైన్ విధానం ఉపయోగిస్తూ (అనగా NEFT/Transfer/UPI/నెట్ బ్యాంకింగ్) బయానా మొత్తాన్ని బదిలీ చేయాలి. గ్లోబల్ EMD వ్యాలెట్‌లో బయానా మొత్తం అందుబాటులో లేనట్లయితే బిడ్ వేయుటకు సిస్టమ్ అనుమతించదు. రిజిస్ట్రేషన్, KYC డాక్యుమెంట్ల తనిఖీ మరియు వ్యాలెట్‌లో బయానా బదిలీని వేలానికి తగినంత ముందుగా పూర్తిచేయాలి. బిడ్డర్లు ఒకటి లేదా అన్ని ఆస్తులకు ఆఫర్లు ఇవ్వవచ్చును. అతని వ్యాలెట్‌లో తగినంత బయానా ఉన్నప్పుడు మాత్రమే ఆసక్తి గల బిడ్డరు ఇ-వేలం తేదీన బిడ్ వేయగలుగుతారు. బిడ్డరు యొక్క గ్లోబల్ వ్యాలెట్‌లో బిడ్డింగ్ సమయంలో తగినంత మొత్తం (>=బయానా మొత్తం) ఉండాలి. ఒకటికంటే ఎక్కువ ఆస్తుల కొరకు ఆఫర్లు ఉన్నచో బిడ్డర్లు ఒక్కొక్క ఆస్తి కొరకు బయానా మొత్తం డిపాజిట్ చేయాలి.

1. అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి ఏవేని స్పష్టీకరణలు లేదా తదుపరి వివరాల కోసం కాబోరు బిడ్డర్లు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-II, హైదరాబాద్-500027, ఫోన్ నం.040-29807107** వారిని సంప్రదించవచ్చును మరియు **బ్యాంక్ ఆమోదిత రికవరీ ఏజెంట్ మెసర్స్ గుడ్‌విల్ అసోసియేట్స్, సెల్ నం. 9949901281** లేదా **9666247000** వారిని కూడా సంప్రదించవచ్చును మరియు **బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ PSB Alliance, వెబ్ పోర్టల్ https://ebkray.in హెల్ప్‌లైన్ +91 8291220220, e-mail: support.ebkray@psballiance.com** వారిని కూడా ఇ-వేలం తేదికంటే ముందుగా సంప్రదించవచ్చును.
2. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ 1. https://bank.sbi/, www.sbi.co.in 2. https://ebkray.in/లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
3. **గమనిక :** ఇ-వేలం తేదీకి ముందు బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4. సదరు అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు/ నిబంధనలకు లోబడి ఉంటుంది.

తేది: 19.08.2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి & AGM
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

పీఎఫ్ సమస్యలపై 27న 'నిధి ఆప్‌కే నికత్'

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరులోని ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 27న నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు సహాయ పీఎఫ్ కమిషనర్ జీఆర్‌జేఆర్ మాధవ్ శంకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఉదయం 9.30 గంటల నుంచి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు ఇతర వాటాదారులు, లబ్ధిదారులతో పరస్పరం ముఖాముఖిగా చర్చలు జరుగుతాయని తెలిపారు. పీఎఫ్ భాగస్వామ్య యజమానులందరు విధిగా హాజరై, ఫిర్యాదులు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ఎవరైనా సూచనలు కూడా చేయవచ్చని తెలిపారు. గుంటూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల, మచిలీపట్నం జగన్నాథపురంలోని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఒంగోలు సమతానగర్‌లోని శ్రీసాయి స్కూల్, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలోని ఏపీఐఐసీఐఎల్ఏ, ఇండస్ట్రియల్ పార్కు, రేపల్లెలోని శ్రీమల్లెల కోటేశ్వర మెమోరియల్ జూనియర్ కళాశాల, నరసరావుపేట మండలం రావిపాడులోని సెయింట్ మేరీస్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

మధ్యవర్తిగా ఉన్నందుకు.. ప్రాణమే పోయింది!



రామారావు (ఫైల్)

ప్రత్తిపాడు: మధ్యవర్తిగా ఉండి అప్పు ఇప్పించిన వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామానికి చెందిన ఈగలపాటి రామారావు (68) పదహారు నెలల క్రితం తనకు పరిచయం ఉన్న ఓ వ్యక్తి నుంచి తన మేనల్లుడికి రూ. ఐదు లక్షలు అప్పుగా ఇప్పించాడు. సకాలంలో తిరిగి ఇవ్వకపోవడంతో అప్పు ఇచ్చిన వ్యక్తి రామారావును అడుగుతున్నాడు. మనస్తాపానికి గురై శనివారం తెల్లవారుజామున గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రామారావు మృతి చెందాడు. కుమారుడు గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మనాయుడు తెలిపారు.

సమాజ హితమే న్యాయవ్యవస్థ ప్రధాన లక్ష్యం



జస్టిస్ నరసింహాను సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న గుంటూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నరసింహా
- యువ న్యాయవాదులు, విద్యార్థులకు అవగాహన సదస్సు

నగరంపాలెం: సమాజంలో శాంతి నెలకొల్పడమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని, అదే న్యాయ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నరసింహా పేర్కొన్నారు. ది గుంటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గుంటూరు జిల్లా కోర్టు ఆవరణలోని బార్ సమావేశ మందిరంలో యువ న్యాయవాదులు, న్యాయ కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి అధ్యక్షత వహించి, మాట్లాడారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తొలుత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నరసింహా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్, జస్టిస్ ఆర్.రఘునందనరావులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ పి.నరసింహా ప్రసంగిస్తూ.. సివిల్ కోర్టులలో కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిందని గుర్తుచేశారు. దంపతుల వివాదాలు, ఇరుగుపొరుగు మధ్య స్థల గొడవలు వంటి కేసులు కోర్టుల్లో ఏళ్ల తరబడిగా విచారణకు కొనసాగడం బాధాకరమన్నారు. వీటి పరిష్కారానికి మధ్యవర్తిత్వం వంటి ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు మంచి ఫలితాలను ఇస్తాయని చెప్పారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ జి.నరేందర్ మాట్లాడుతూ... యువ న్యాయవాదులకు సీనియర్లు వృత్తిలో మెలకువలను నేర్పాలని అన్నారు. మరో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.రఘునందనరావు మాట్లాడుతూ.. సమాజానికి మేలు చేయడమే న్యాయవ్యవస్థ ప్రధాన ఉద్దేశమని అన్నారు. న్యాయవాదులు మారుతున్న చట్టాలు, సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సూచించారు. తీర్పులను, చట్టాలను సుప్రీంకోర్టు, హైకోర్టులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో ఉంచుతున్నట్లు గుర్తుచేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారథి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజోన్నల బ్రహ్మారెడ్డి, రోళ్ల మాధవి, సీనియర్ న్యాయవాదులు జూపూడి రంగరాజు, పాలడుగు వెంకటేశ్వర్లు, జిల్లా కోర్టు పీపీ సుల్తాన్ సిరాజుద్దీన్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గౌరీశంకర్, కార్యదర్శి గురజాల అనూరాధ, కోశాధికారి దేవదాసు మాట్లాడారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహా, హైకోర్టు న్యాయమూర్తులను సత్కరించారు. సదస్సులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఆంధ్ర క్రైస్తవ, జేసీ లా కళాశాలల న్యాయశాస్త్ర విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణ పేదరిక నిర్మూలనకు సహకరించాలి



ప్రసంగిస్తున్న ఎస్. తేజ్ భారత్

తాడేపల్లి రూరల్: రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో పేదరికాన్ని నిర్మూలించేందుకు అందరు ముందుకు రావాలని మెప్మా రాష్ట్ర డైరెక్టర్ ఎన్. తేజ్ భారత్ కోరారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో వికసిత్ ఏపీ 2047 కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లకు, మెప్మా సిబ్బందికి ఏర్పాటు రాష్ట్రస్థాయి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్‌బీఎఫ్ సర్వే, ఓఎన్‌డీసీ తదుపరి చర్యలపై సూచనలు చేశారు. మిషన్ అడ్మిన్ ఆఫీసర్ రామాంజనేయులు, స్టేట్ మిషన్ మేనేజర్లు, అన్ని జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

27 నుంచి సెల్ఫ్ అసెస్‌మెంట్ పరీక్షలు

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి టెన్త్ వరకు సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పేపర్–1 పరీక్షలు ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉమ్మడి పరీక్షా మండలి ఆధ్వర్యంలో పాఠశాలలకు ప్రశ్నపత్రాలను సరఫరా చేయనున్నట్లు చెప్పారు. 1 నుంచి 8వ తరగతి వరకు ఓఎంఆర్‌తో ఉంటాయన్నారు. సీబీఎస్ఈ పాఠశాలలకూ సరఫరా చేస్తామని తెలిపారు. ఈ నెల 26న మండల విద్యా వనరుల కేంద్రాలకు వాటిని చేరవేస్తామని పేర్కొన్నారు. మండలస్థాయి కమిటీ పాఠశాలలకు రోజూ పరీక్షకు గంట ముందుగా పంపిణీ చేయాలని పేర్కొన్నారు.